నిరంతరంగా విద్యుత్ అందించాలని వినతి

విద్యుత్‌శాఖ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న గొట్టిముక్కుల రైతులు

పెద్దశంకరంపేట, మార్చి 17: వ్యవసాయానికి ఉదయం 9 గంటల నుంచి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన రైతులు కోరారు. సోమవారం స్థానిక సబ్‌స్టేషన్ కార్యాలయానికి వచ్చి ఏఈ కార్యాలయంలో విద్యుత్‌శాఖ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని వినతిపత్రంలో కోరారు.

విద్యుత్ ఆర్టిజన్ల అక్రమ అరెస్ట్‌లు సరికావు

విద్యుత్ ఆర్టిజన్లను అరెస్ట్ చేసిన పోలీసులు

నిజాంపేట, మార్చి 17: నిరసన కార్యక్రమాలకు వెళ్లకున్నా నిజాంపేట పోలీసులు మండల విద్యుత్ ఆర్టిజన్లను అరెస్టు చేయడంతో వారు ఆయోమయానికి గురయ్యారు. సమస్యల పరిష్కారానికి ధర్నాకు వెళ్తున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేయడం చూశాం కాని, ఇలా ఏ కారణం లేకుండా అరెస్ట్ చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అరెస్టైన వారిలో విద్యుత్ ఆర్టిజన్లు రాజు, ప్రవీణ్ ఉన్నారు.

10/10 సాధించే విద్యార్థులకు నగదు బహుమతి

పరీక్ష ప్యాడ్స్‌ను అందజేసిన అయిత పరంజ్యోతి

చేగుంట, మార్చి 17: పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తానని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి తెలిపారు,. చేగుంటలోని జడ్పీహెచ్ఎస్, దీప్తి విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని సోమవారం అందజేశారు. కష్టపడి చదివి 10/10 జీపీఏ సాధించే ప్రతి విద్యార్థికి రూ.5 వేల నగదు ఇచ్చి, వారిని సన్మానిస్తానన్నారు. కార్యక్రమంలో ఏంఈవో నీరజ, హెచ్ఎం రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్‌రెడ్డి, చల్లా లక్ష్మణ్, వెంకటేశ్, మనోహర్‌రావు, సురేందర్, శారద, రాధా, రమా, రమాదేవి, రేఖ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ దామోదర్

నర్సాపూర్, మార్చి 17: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.దామోదర్ ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని పెద్దచింతకుంట గ్రామ సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచే ప్రక్రియలో భాగంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతనలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల ప్రత్యేకతలను తెలియజేసే ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. అధ్యాపకులు సమీరా, ఆదెప్ప, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలిస్తున్న దళిత సంఘ నాయకులు

నర్సాపూర్, మార్చి 17: మండలంలోని ఎల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దళిత సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. దుండగులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేశారు.

బస్సులు నడపాలని వినతి పత్రం



డిపో ఇన్‌చార్జి బసవప్పకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నర్సాపూర్, మార్చి17: నత్నాయిపల్లికి ఆర్టీసీ బస్సులు నడపాలని గ్రామస్తులు డిపో ఇన్‌చార్జి బసవప్పకు సోమవారం వినతి పత్రం అందజేశారు. నర్సాపూర్ నుంచి పటాన్‌చెరుకు గతంలో బస్సులు నడిచేవని, రోడ్డు బాగా లేదని ఆర్టీసీ అధికారులు బస్సులు నిలిపివేశారని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో ఈ మార్గంలోని కొండాపూర్, కాగజ్‌మద్దూర్, నత్నాయిపల్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ, నాయకులు ఉదయ్‌కుమార్, నీలి నాగేశ్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 252 మంది గైర్హాజరు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17: ఇంటర్మీడియట్ పరీక్షకు 252 మంది గైర్హాజరైనట్లు ఇంటర్ నోడల్ అధికారి మాధవి సోమవారం తెలిపారు. ఫిజిక్స్-1, ఎకనామిక్స్-1 పరీక్షలు జరిగాయి. మొత్తం 6,917 మందికి 6,665 మంది విద్యార్థులు హాజరయ్యారు. 252 మంది గైర్హాజరయ్యారు.

నేడు అనంతసాగర్‌లో పెద్దమ్మ కల్యాణం

చేగుంట, మార్చి 17: మండలంలోని అనంతసాగర్‌లో పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా పెద్దిరాజు, పెద్దమ్మ కల్యాణోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు.

ఘనంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పెద్దశంకరంపేట, మార్చి 17: ఆరెపల్లిలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. నిజామాబాద్‌కు చెందిన బాలయోగి కృష్ణ మహరాజ్ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్నారు.

20 నుంచి పెద్దమ్మ జాతర

రామాయంపేట, మార్చి 17: ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు రామాయంపేటలోని పెద్దమ్మ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. 20న గురువారం అమ్మవారికి కల్యాణం, ఒగ్గు కథలు, అన్నదానం, బోనాలు, 21న శుక్రవారం జాతర, అమ్మవారి సన్నిధిలో సత్య బోనం, 22న శనివారం పెద్దమ్మ, పెద్దిరాజులకు ఒడిబియ్యం, బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజావాణిలో 56 దరఖాస్తుల స్వీకరణ
- కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

మెదక్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేశ్, జడ్పీ సీఈవో ఎల్లయ్యతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతి అధికారి జవాబుదారితనంతో పని చేయాలన్నారు. ప్రజావాణిలో అధికంగా రెవెన్యూ, భూ లావాదేవీల సంబంధిత దరఖాస్తులు 19, ఇందిరమ్మ ఇండ్లు-01, పెన్షన్లు -01, ఉద్యోగ ఉపాధిపై-02 ఇతర సమస్యలపై-33 మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ

మెదక్ అర్బన్, మార్చి 17: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

రేవంత్ పాలనను ఛీకొడుతున్నారు

- కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే రోజులు వచ్చాయి
- ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణం
- బీఆర్ఎస్ నాయకుల మండిపాటు

శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట, మార్చి 17: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా పథకాలు అమలుచేయకపోవడంతో గ్రామాల్లో ప్రజలు రేవంత్‌రెడ్డి పాలనను ఛీ కొడుతున్నారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ విమర్శించారు. సోమవారం శివ్వంపేటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరికాదన్నారు. ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నామనే భ్రమలో ఉన్నారన్నారు. పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన చెందుతుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, యాదాగౌడ్, మహిపాల్‌రెడ్డి, భిక్షపతిరెడ్డి, లక్ష్మీనర్సయ్య, కుంట లక్ష్మణ్, శ్యామ్, శైలేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిన్నశంకరంపేటలో ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేటలో ఆర్థిక సాయం అందజేస్తున్న మోహన్‌నాయక్

చిన్నశంకరంపేట, మార్చి 17: చందాపూర్‌కు చెందిన పడాల నర్సింలు గుండెపోటుతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అంత్యక్రియల కోసం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. మాజీ సర్పంచ్ పడాల రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు పెంటయ్య, నర్సింలు, యాదగిరి, ప్రభాకర్, బాలరాజుగౌడ్, సిద్దిరాములు, వెంకట్‌రాములు, రాజు, నరేందర్, కృష్ణగౌడ్ తదితరులున్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, మార్చి 17: రామాయంపేటకు చెందిన బైరం శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు మోహన్ నాయక్ బాధితుడి ఇంటికి వెళ్లి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ మోహన్‌రాథోడ్

చేగుంట, మార్చి 17: మండలంలోని చెట్లతిమ్మాయిపల్లిలో బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ మోహన్‌రాథోడ్ సోమవారం అందజేశారు. పులి గుట్ట తండాకు చెందిన బానోత్ శంకర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్స చేయించుకున్నాడు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ,49,500 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేశ్, గోపాల్, గణేశ్, సీతారాం, చందర్, శ్రీను తదితరులున్నారు.

ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా శోభన్‌గౌడ్

మెదక్ అర్బన్, మార్చి 17: మెదక్ కోర్టుల సముదాయాల్లో ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా శోభన్‌గౌడ్ నియామకమైనట్లు ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలయ్యాయని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

బోర్‌మోటర్, పంపుల చోరీ

శివ్వంపేట, మార్చి 17: కొత్తపేట శివారులోని పొలం వద్ద పానగారి సత్యనారాయణకు చెందిన బోర్‌మోటర్, పంపును చోరీ చేశారు. సమీపంలో రేవ రాంరెడ్డికి చెందిన 5హెచ్‌పీ మోటర్‌ను సైతం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. బోరుమోటర్లు రిపేర్ కావడంతో తీసి పక్కన పెట్టగా చోరీ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

పెద్దశంకరంపేట, మార్చి 17: ఆరెపల్లిలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. నిజామాబాద్‌కు చెందిన బాలయోగి కృష్ణ మహరాజ్ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

కౌడిపల్లి, మార్చి17: కొట్టాలలో నిర్మించిన ఆలయంలో శివ పంచాయతన సహిత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం బ్రహ్మశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఫసల్‌వాది ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

పీఎంశ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మెదక్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని, ఐసీడీసీడీఎస్ నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, నర్సమ్మ, మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 48 గంటల ధర్నా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని కోరారు. సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలుచేయాలని కోరారు. ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాలు ముమ్మరం చేసిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పోటీగా 3 నుంచి ఆరేండ్ల పిల్లలతో పీఎంశ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ (ఎలిమెంటరీ) కేంద్రాలను రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 56 కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఐసీడీఎస్‌లను నిర్వీర్యం చేయడంలో భాగమేనన్నారు. ఈ నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఈ 48 గంటల ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు సంతోష్, అంగన్‌వాడీ నాయకురాలు రాజ్యలక్ష్మి, స్వప్న, విజయ, ఇందిరా, లక్ష్మి, రాణి, కల్పన, జ్యోతి, అరుణ, నాగరాణి, అనురాధ, మంగ, రజిత, యశోద, సిద్ధలక్ష్మి, సావిత్రి, లలిత, అంజి బాయి, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

స్నేహితులే కొట్టి చంపారు

హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

- ముగ్గురు నిందితుల రిమాండ్

పాపన్నపేట, మార్చి 17: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకు కారకుడయ్యాడన్న కోపంతో వినోద్‌రెడ్డిని తోటి స్నేహితులే కొట్టి చంపారని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 10న ఏడుపాయల్లో వెలుగు చూసిన హత్య కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామానికి చెందిన వడ్ల నవీన్ సంగారెడ్డిలోని ఒక బెవరీజ్ కంపెనీలో పని చేసే సమయంలో తొగర్‌పల్లికి చెందిన వినోద్ రెడ్డి, సంగారెడ్డికి చెందిన బేగరి రాములు, కుమ్మరి రమణాచారి స్నేహితులయ్యారు. కొంతకాలంగా స్వగ్రామంలో ఉంటున్న నవీన్ ఎఫ్‌జడ్ బైక్ కొనేందుకు ఫిబ్రవరి 17న సంగారెడ్డికి వెళ్లాడు. బైక్ కొన్నాడు. 18న బేగరి రాములు, వినోద్‌రెడ్డి, రమణాచారితో కలిసి మద్యం తాగారు. తిరిగొస్తుండగా సంగారెడ్డి పోలీసులు రోడ్డుపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నవీన్ బతిమాలుతుండగా వినోద్‌రెడ్డి పోలీసులతో దురుసుగా ప్రవర్తించాడు. పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. కోర్టు జరిమానా, ఇతర ఖర్చులు నవీన్ భరించాడు. అప్పటి నుంచి వినోద్‌రెడ్డిపై కక్ష పెంచుకున్నాడు. మార్చి 8న నవీన్ తన కూతురును తీసుకెళ్లేందుకు సంగారెడ్డి వెళ్లాడు. సాయంత్రం నవీన్, బేగరి రాములు, కుమ్మరి రమణాచారి సంగారెడ్డిలో మద్యం తాగుతుండగా, వినోద్‌రెడ్డి వారికి ఫోన్ చేశాడు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న నవీన్ అతనిడి విందుకు పిలిచాడు. నలుగురు కలిసి అక్కడ మద్యం తాగారు. అనంతరం ముందస్తు ప్లాన్‌తో ముగ్గురు కలిసి వినోద్‌రెడ్డిని తీసుకుని ఏడుపాయల్లో దావత్ చేసుకుందామని తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లాక ఒకటిన్నర ఫుల్ బాటిల్ కొనుగోలు చేసి మునిపుట్ట వద్ద మద్యం తాగారు. అప్పటికే కోపంతో ఉన్న నవీన్ కట్టెతో వినోద్‌రెడ్డిపై దాడి చేశాడు. అతనితో పాటు బేగరి రాములు, కమ్మరి రమణాచారి విచక్షణ రహితంగా కొట్టడంతో వినోద్‌రెడ్డి మృతి చెందాడు. అనంతరం నిందితులు నవీన్ ఇంటికొచ్చి అక్కడ డబ్బులు తీసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మృతుడి సోదరుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ ప్రారంభించారు. మార్చి 8న సంగారెడ్డిలో నలుగురు కలిసి ఉండగా వారిని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

విద్యార్థినులకు నాప్కిన్స్ పంపిణీ

పాపన్నపేట, మార్చి 17: కేజీబీవీ విద్యార్థినులకు జీవన్ ఆదర్శ సొసైటీ, నిహారిక ఫౌండేషన్ సభ్యులు సోమవారం పరీక్షా ప్యాడ్లు, శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు నిరుపమా, నాగేశ్వర్, సక్రుబాయి మాట్లాడుతూ కేజీబీవీల్లో చదివే విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని వివరించారు. శ్రద్ధగా చదువుకుని పదో తరగతిలో పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఆర్పీలు మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఈవో సందర్శన

నిజాంపేట,మార్చి17: మండలంలోని కల్వకుంట, వెంకటాపూర్(కె) గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో యాదగిరి సోమవారం సందర్శించారు. ఆపార్ నమోదు, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఆదాయ వ్యయాలు, రికార్డులను ఎంఈవో పరిశీలించారు.

బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 17: హవేళీ ఘనపూర్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయనిర్మల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.లక్షా 50 వేలు, పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2 లక్షల ఆదాయ పరిమితి మించకూడదన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 4వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

ట్రాక్టర్‌ను లారీ ఢీకొని యువకుడు మృతి

ప్రకాశ్ (ఫైల్)

చేగుంట, మార్చి 17: ట్రాక్టర్‌ను వెనుక నుంచి కంటైనర్ లారీ ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన నార్సింగి వడ్డెర కాలనీ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. స్థానికులు, నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెర కాలనీకి చెందిన బోస్ ప్రకాశ్ (19) ట్రాక్టర్ డ్రైవర్ పక్కన కూర్చున్నాడు. హైదరాబాద్ వైపు నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న కంటైనర్ వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. దీంతో ప్రకాశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా రు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గడ్డిమందు తాగి ఒకరు మృతి

రాములు (ఫైల్)

రామాయంపేట రూరల్, మార్చి 17: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. వివరాల్లోకి వెళి తే.. రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామానికి చెందిన పుర్ర రాములు ఈ నెల 11న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు, మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రాత్రి మృతి చెందినట్లు మృతుడి కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాల్‌రాజు తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ఇమామ్(ఫైల్)

చిలిపిచెడ్, మార్చి 17: ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చే లేక వ్యక్తి ఆత్మహత్య చేస్తుకున్న ఘటన చిలిపిచెడ్ మండలంలోని చండూర్ గ్రామంలో సోమవారం జరిగింది. ఏఎస్సై మిస్బోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. చండూర్‌కు చెందిన దూదేకుల ఇమామ్ (38) ఇల్లు నిర్మించుకున్నాడు. భారీగా అప్పులు కావడంతో కుటుంబ పోషణ కోసం భార్యా పిల్లలతో హైదరాబాద్‌కు వలస వెళ్లి అక్కడ ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. అప్పులు తీర్చలేక తన గ్రామంలోని ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫాతిమా బేగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఏఎస్సై మిస్బోద్దీన్ తెలిపారు.

విద్యుత్ లైన్‌మెన్‌పై దాడి కేసు నమోదు

శివ్వంపేట, మార్చి 17: విద్యుత్ లైన్‌మెన్‌పై దాడి చేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో పనిచేసే విద్యుత్ లైన్‌మెన్ గోదూరి సురేశ్ మండలంలోని సీతారాం తండాలో విద్యుత్ బిల్లు కలెక్షన్‌కు వెళ్లాడు. తండాలో రాంసింగ్ అనే వ్యక్తి తన నూతన ఇంటి నిర్మాణానికి మీటర్ లేకుండా విద్యుత్‌ను అక్రమంగా వాడుకుంటున్నాడని, వైర్‌ను కట్ చేశాడు. దీంతో రాంసింగ్, అతని కుమారుడు రాజేందర్, ఇద్దరు కలిసి లైన్‌మెన్‌ను బూతుమాటలు తిడుతూ దాడిచేశా రు. ఈ విషయమై లైన్‌మెన్ ఫిర్యాదు మేరకు రాంసింగ్, రాజేందర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

టేకువనం దగ్ధం

రామాయంపేట, మార్చి 17: మంటలంటుకోవడంతో 100 టేకు చెట్లు అగ్నికి ఆహుతైన ఘటన రామాయంపేట శివారులో సోమవారం జరిగింది. పట్టణానికి చెందిన ఎర్రం నాగరాజుకు ఆరెకరాల్లో 100 టేకుచెట్లు ఉన్నాయి. వాటికి మంటలంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మంటలార్పారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో చెట్లు కాలిపోయినట్లు బాధితుడు తెలిపాడు. సిబ్బంది ప్రవీణ్, చంద్రాగౌడ్, నరేశ్‌గౌడ్, నర్సాగౌడ్ ఉన్నారు.

పూరిగుడిసె దగ్ధం

వెల్దుర్తి, మార్చి 17: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మర్కంటి రుక్మమ్మకు చెందిన పూరిగుడిసె సోమవారం తెల్లవారుజామున దగ్ధమైంది. ప్రమాదంలో గుడిసెలో ఉన్న బట్టలు, వంటసామగ్రితో పాటు ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ. 25 వేల ఆస్తినష